# సూక్ష్మ జీవుల ప్రపంచం

1. మనిషి కంటికి కన్పించని చిన్న జీవులని ఏమంటారు?

జ. సూక్ష్మజీవులు

2. సూక్ష్మజీవుల ఉనికిని కనుగొన్నది?

జ. ఆంథోని వాన్ల్యురన్ హుక్

3. కేంద్రకం ఉండని సూక్ష్మజీవులు?

జ. కేంద్రక పూర్వ జీవులు(ప్రొకేరియేట్స్)

4. కేంద్రకాలు ఉండే సూక్ష్మజీవులు?

జ. నిజకేంద్రక జీవులు(యూకేరియోట్స్)

5. ఆహారం కోసం ఇతర జీవులపై ఆధారపడే జీవులు?

జ. పరపోషిత జీవులు

6. సూక్ష్మజీవుల అధ్యయనం?

జ. మైక్రో బయాలజీ

7. వైరస్ల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. వైరాలజీ

8. వైరస్లకు లేదా ఇతర జీవులకు ఆశ్రయం ఇచ్చే కణం?

జ. అతిథేయి కణం

9. అతిథేయి కణంలో నివసించేజీవి?

జ. పరాన్న జీవి

10. అతిథేయ కణాల వెలపల వైరస్ ఉన్నప్పుడు ఎలా కన్పిస్తుంది?

జ. ఒక లవణ స్పటికం వలె

11. వైరస్ ద్వారా కలిగే వ్యాధులు రాకుండా ఉపయోగించే మందు?

జ. టీకా మందు

12. నిర్మాణంలో అత్యంత సరళమైన జీవులు?

జ. వైరస్లు

SAKSHI

13. వైరస్‌లో జన్యుపదార్థం ఉండే కవచం వేటితో తయారవుతుంది?

జ. ప్రొటీన్‌తో

14. గవదబిళ్లలు, ఎయిడ్స్, జలుబు వంటి వ్యాధుల కారకాలు?

జ. వైరస్‌లు

15. వైరస్‌ల ఆకారం ఎలా ఉంటుంది?

జ. కడ్డీలవలె

## బ్యాక్టీరియా

16. బ్యాక్టీరియాలను కనుగొన్నది?

జ. లెవెన్‌హుక్

17. బ్యాక్టీరియాల్లో సున్నితమైన పోగుల వంటి నిర్మాణాలు?

జ. కశాభాలు

18. గుంపులుగా ఉండే బ్యాక్టీరియాలను ఏమంటారు?

జ. సహనివేశములు(కాలనీ)

19. 80° సెంటీగ్రేడ్ ఉష్ణం ఉండే ప్రాంతాల్లోనూ  జీవించేది?

జ. బ్యాక్టీరియా

20. బాక్టీరియాల అధ్యయనం?

జ. బాక్టీరియాలజీ

21. బ్యాక్టీరియాలు జీవించడానికి అనుకూల పరిస్థితులు లేనప్పుడు వేటిని ఏర్పరుస్తాయి?

జ. స్పోర్స్

22. కామా, సర్పిలాకారాల్లో కనిపించే జీవులు?

జ. బ్యాక్టీరియా

SAKSHI

## శైవలాలు

23. శైవలాల్లో కేంద్రకం, కణాంగాలు లేని జీవి?

జ. నీలి ఆకుపచ్చ శైవలం

24. సముద్రాల్లో ఉండే అతిసూక్ష్మమైన శైవలాలు?

జ. డయాటమ్స్

25. నీటిలో ఉండే ఆకుపచ్చ శైవలాలు వేటి సాయంతో ఈదుతాయి?

జ. కశభాల సాయంతో

26. గాలి, నీరు, నేల, మొక్కలు, జంతువుల్లో నివసించగలిగేవి?

జ. బ్యాక్టీరియా

## ప్రోటోజోవా

27. శైవలాల శరీరాలన్నింటిలోను ఉండేది?

జ. పత్రహరితం

28. శరీరంలో బుడగలా ఉండే రక్తికలో ఆహారరేణువులను జీర్ణం చేసుకునేది?

జ. ప్రొటోజొవా

29. ప్రొటోజొవాల ప్రత్యుత్పత్తి?

జ. ద్విధా విచ్ఛిత్తి

30. ప్రోటోజొవాలు పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు ఏర్పడేవి?

జ. సిస్టు లేదా కోశం

31. మానవునిలో అమీబియాసిస్(జిగట విరేచనాలు) కలిగించే పరాన్న జీవి?

జ. ఎంటమీబా హిస్టొలిటికా

32. మానవునిలో మలేరియా వ్యాధిని కలుగజేసే పరాన్న జీవి?

జ. ప్లాస్మోడియా

33. వేటి చలనానికి మిథ్యాపాదాలు, కశాభాలు, శైలికలు అనే నిర్మాణాలు ఉంటాయి?

జ. ప్రొటోజొవా

SAKSHI

www.sakshieducation.com

34. అమీబా, పారామీసియా, యూగ్లినా అనేవి?

జ. ప్రోటోజోవా రకాలు

## శిలీంధ్రాలు

35. కుక్కగొడుగు దేనికి ఉదాహరణ?

జ. శిలీంధ్రం

36. శిలీంద్రాలపై ఉండే తంతువులు?

జ. హైఫే

37. స్వేచ్ఛాయుతంగా జీవించే ఏకకణ శిలీంద్రం?

జ. ఈస్ట్

38. ఆల్కహాల్ వంటి పానీయాల్లో ఉపయోగించే శిలీంద్రం?

జ. ఈస్ట్

39. పెన్సిల్లియం శిలీంద్రం ఉపయోగం?

జ. సూక్ష్మజీవి నాశకంగా ఉపయోగపడుతుంది

40. స్వయం పోషకాలుగా ఉండే సూక్ష్మజీవులు?

జ. శైవలాలు

41. నీలి ఆకుపచ్చ శైవలాలను పోలిఉండేవి?

జ. బ్యాక్టీరియాలు

## ఉపయోగకర సూక్ష్మజీవులు

42. పాలను పెరుగుగా మార్చే సూక్ష్మజీవి?

జ. లాక్టిక్ ఆసిడ్ బ్యాక్టీరియా

43. పాలనుంచి జున్ను తయారు చేయడంలో తోడ్పడేది?

జ. సూక్ష్మజీవులను చేర్చి పాల ప్రొటీన్‌లను(కేసిన్) స్కందనం చేస్తారు

44. చిక్కుడు జాతి మొక్కల వేర్లలో ఉండే బ్యాక్టీరియాలు?

జ. రైజోబియం లెగూమినోశారమ్

45. నత్రజనిని మొక్కలకు అందించడంలో సహకరించేది?

జ. రైజోబియం

SAKSHI

46. బయో/జీవ సంబంధ ఎరువు/కంపోస్టు ఎరువుగా ఉపయోగించే పదార్థాలు?

జ. ఆకులు, పేడ, పశువుల మూత్రం మొదలైనవి

47. బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే బ్యాక్టీరియా?

జ. మిథోనోజినిక్ బ్యాక్టీరియా

48. మధుమేహ వ్యాధికి ఉపయోగించే మందు?

జ. ఇన్సులిన్

49. కాటేజ్ మన్నుని కొన్ని పద్ధతుల ద్వారా మార్చడాన్ని ఏమంటారు?

జ. పరిపక్వత (లేదా) క్యూరింగ్

50. వాతావరణంలోని నత్రజనిని ఏవిధంగా మొక్కలు ఉపయోగించుకుంటాయి?

జ. నైట్రేట్ (లేదా) అమ్మోనియా లవణాల రూపంలో (లేదా) నత్రిత రూపం

51. కిణ్వన ప్రక్రియ ఆల్కహాల్ తయారీలో ఉపయోగించు బ్యాక్టీరియా?

జ. ఈస్ట్

52. పదార్థంలో ఆక్సిజన్ లేనప్పుడు ఈస్ట్ కణాలు జరిపే శ్వాసక్రియ?

జ. కిణ్వన ప్రక్రియ

53. పరిశ్రమల్లో, ఔషధాలను తయారు చేయడానికి ద్రావణిగా ఉపయోగించేది?

జ. ఆల్కహాల్

54. ఆంటిబయాటిక్స్ అంటే?

జ. సజీవ ప్రాణులతో ఉత్పత్తిచేసిన రసాయన పదార్థం

55. పెన్సిలిన్ అనే సూక్ష్మజీవి నాశకాన్ని వేటినుంచి తయారుచేస్తారు?

జ. పెన్సిల్లియం నాటేటమ్ శిలీంధ్రం నుంచి

56. స్ట్రెప్టొమైసిన్, క్లోరో మైసిటిన్ అనేవి?

జ. యాంటీ బయాటిక్స్

57. వ్యాధులను కలుగజేసే సూక్ష్మజీవులు?

జ. వ్యాధి జనక సూక్ష్మజీవులు

58. వ్యాధి పరిస్థితులను అధ్యయనం చేసే శాస్త్రం?

జ. వ్యాధి శాస్త్రం

SAKSHI

59. కొన్ని జంతువులు వ్యాధిజనకాలను చాలా కాలం మోసుకుపోతున్నప్పుడు, అవి వ్యాధి జనకాల ప్రభావానికి లోను కానటువంటివి?

జ. ఆశ్రయాలు(రిజర్వాయర్‌లు)

60. వ్యాధిని వ్యాప్తి చేసే వ్యాధి కారకాలను ఏమంటారు?

జ. వ్యాధివాహకాలు

61. నేలలో స్వేచ్ఛగా జీవిస్తూ నత్రజని స్థాపన చేసే బ్యాక్టీరియా?

జ. అజటోబాక్టర్

62. కొబ్బరి-వేరువిల్ట్ వ్యాధి వేటి వల్ల వస్తుంది?

జ. వైరస్ వలన

63. చినీ/బత్తాయి మొక్కల్లో వైరస్ ద్వారా వచ్చే వ్యాధి?

జ. ట్రిస్టిజ

64. నీటి నాలుక వ్యాధి వైరస్ ద్వారా ఏ జంతువుల్లో వస్తుంది?

జ. గొర్రెలు

65. వైరస్ వల్ల ఏ పంటకు వెర్రితల తెగులు వస్తుంది?

జ. మిరప

66. క్యాబేజీలో నల్లకుళ్లు తెగులు దేని ద్వారా వస్తుంది?

జ. బ్యాక్టీరియా

67. మొవ్వకుళ్లు తెగులు వేటి ద్వారా వేరుశనగకు వస్తుంది?

జ. వైరస్

68. గజ్జితెగులు బ్యాక్టీరియా ద్వారా ఏ పంటకు వస్తుంది?

జ. నిమ్మ

69. ఎండుతెగులు ఏ పంటకు వస్తుంది?

జ. వరి

70. సహజంగా లభ్యమయ్యే జీవపదార్థాలనుంచి తయారయ్యే ఎరువులు?

జ. బయో/జీవ ఎరువులు